# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

## ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



ప్రచారంలో భాగంగా కుండలు చేస్తున్న వ్యక్తితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కొడంగల్, నవంబర్ 4: కొడంగల్‌లో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని ఎనిమిదో వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2018కి ముందు కొడంగల్ పట్టణ పరిస్థితి ఏవిధంగా ఉంది.. ప్రస్తుతం ఏ విధంగా ఉంది గమనించాలని కోరారు. కొడంగల్ మున్సిపల్ పరిధిలో రూ.50కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రచారంలో ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ.. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా.. ఎంత వరకు సద్వినియోగం చేసుకున్నారో వివరాలను అడిగి తెలుసుకున్నారు. గృహలక్ష్మి పథకం కింద అసలైన లబ్ధిదారులకు ఇండ్లను మంజూరు చేసే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా అభి వృద్ధికి సహకరించే నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. ఎంఐఎం నాయకుడు ఎస్‌బీ గుల్షన్ కలిసి బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ మధుసూద న్‌రావు యాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రమేశ్‌బాబుతో పాటు నాయకులు నవాజొద్దీన్, రమేశ్‌బాబు, జగన్ పాల్గొన్నారు.

ప్రచారంలో భాగంగా వృద్ధులను ప్రత్యేకంగా కలిసి కేసీఆర్ సార్ అందిస్తున్న పింఛన్ వస్తుందా.. పింఛన్ రాక ముందు ఎట్లుండే, పింఛన్ వచ్చాక ఎట్లుందని పలకరించారు. అవ్వ నవ్వుతూ.. పెన్షన్ వస్తుంది బిడ్డా.. కేసీఆర్ సార్ సల్లంగ ఉండాలె.. మళ్లీ ఆ సార్ సర్కారే రావాలె అని దీవించింది. సార్ ఇస్తున్న పైసలతో మంచిగా బతుకుతున్న అని సం తోషాన్ని వ్యక్తం చేసింది. మహిళలను ఎమ్మెల్యే కలిసి బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న ప్రోత్సహాన్ని వివరిస్తూ.. బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. చేతి వృత్తుల వారిని ఎమ్మెల్యే కలిసి ప్రభుత్వం అందిస్తున్న చేయూతను వివరించారు. ప్రభుత్వం చేతి వృత్తుల వారికి ఆర్థిక సాయాన్ని అందించి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. చేతి వృత్తులకు పూర్వ వైభవం సంతరించుకోవాలంటే కేసీఆర్ సార్‌తోనే సాధ్యపడుతుందని తెలిపారు. సార్ సాయంతో నే మళ్లీ పనులు చేపట్టుకొంటున్నామని, గతంలో ఎవరూ పట్టించుకోకపోవడం వల్ల చేతి వృత్తుల పనుల కనుమరుగైయ్యాయని వారు తెలిపారు.

# కాంగ్రెస్ హామీలు నమ్మి మోసపోవద్దు

## పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి



కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి, నవంబర్ 4: ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ఎన్నికల హామీలు నమ్మి మోసపోవద్దని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి సూచించారు. ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీ నైజమన్నారు. శనివారం పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 13, నాల్గవ వార్డులో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలు రాగానే హామీలు ఇవ్వడం, అధికారంలోకి వస్తే వాటిని తుంగలో తొక్కడం కాంగ్రెస్ పార్టీ స్వభావమన్నారు. పక్కనే గల కర్ణాటకలో ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ హామీనీ కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో నెరవేర్చలేదని, కరెంటు కష్టాలతో పంటలు ఎండిపోయి రైతులు రోడ్డుపైకి వస్తున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ఇవ్వని పింఛన్ రూ. నాలుగువేలు తెలంగాణలో ఇస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రగల్భాలు పలకడం ప్రజలను మోసగించడమేనని మండిపడ్డారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్, దళితబంధు, బీసీ బంధు వంటి పథకాలపై పేటెంట్ హక్కు బీఆర్ఎస్ పార్టీకే ఉందన్నారు.

గతంలో కాంగ్రెస్ పాలనలో వ్యవసాయ రంగాన్ని ఏనాడు పట్టించుకోలేదని, ఇచ్చే 6 గంటలు సైతం అర్ధరాత్రి, పగలు రెండు విడుతలలో ఇచ్చి అనేక మంది రైతుల చావులకు కాంగ్రెస్ పార్టీ కారణమైందన్నారు. కేవలం అధికారమే పరమావధిగా కాంగ్రెస్ అనేక హామీలు ఇస్తున్నదని, వాటిని ప్రజలు ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. పరిగి పట్టణంతోపాటు నియోజకవర్గం బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి చెందిందని ఆయన గుర్తు చేశారు.అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని మరింత బలపరిచి ప్రజలకు మరింత ప్రయోజనం కలిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, ఎంపీపీ కరణం అరవిందరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, జడ్పీ మాజీ కో–ఆప్షన్ సభ్యుడు మీర్ మహమూద్‌అలీ, సీనియర్ నాయకుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మండల, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు ఆంజనేయులు, మంగు సంతోష్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, కౌన్సిలర్లు వారాల రవీంద్ర, మునీర్, బీఆర్ఎస్ నాయకులు అన్వర్‌హుస్సేన్, తాహెర్‌అలీ, జి.రాంరెడ్డి, మేదరి శ్రీనివాస్, బషీర్, రాజు, శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా జోరుగా బీఆర్ఎస్ ప్రచారం



కుత్బులాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సోదరి అర్చనారెడ్డి

పూడూరు, నవంబర్ 4: బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మహేశ్‌రెడ్డి కారు గుర్తుకే ఓటేయాలని ఎమ్మెల్యే సోదరి అర్చనారెడ్డి శనివారం మండలంలోని కుత్బులాపూర్ గ్రామంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మేఘమాల, పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, సర్పంచ్ పాపయ్య, మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, నాయకులు నారాయణ, యాదయ్య, ప్రవీణ్, సుజాత, అమీర్ అలీ, నరేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

**దౌల్తాబాద్:** మండలంలోని అంతారం గ్రామంలో సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నరోత్తంరెడ్డి, డైరెక్టర్ రాజు, శ్యామ్, వెంకటయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

**మహ్మదాబాద్:** మండల పరిధిలోని నంచర్లలో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతున్నది. పరిగిలో మరోసారి కొప్పుల మహేశ్‌రెడ్డిని గెలిపించుకుంటామని తెలియజేస్తున్నారు. శనివారం నిర్వహించిన ప్రచారం కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భిక్షపతి, నాయకులు గోపాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, తిర్మల్‌రెడ్డి బాల్‌రాజు, ఆంజనేయులు, శ్రీనివాస్ కార్యకర్తలు యువకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



దౌల్తాబాద్: అంతారంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## ఘనంగా తిరుమలనాథస్వామి ఉత్సవాలు

పూడూరు, నవంబర్ 4 : ప్రతి ఒక్కరూ భక్తి మార్గం అలవర్చుకోవాలని ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పూడూరు మండలం పెద్ద ఉమ్మెంతాల్‌లోని తిరుమలనాథస్వామి ఉత్సవాల్లో పీఠాధిపతి వెంకట దాసుల ఆధ్వర్యంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి వేర్వేరుగా ఉత్సవాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. వీరితో పాటు ఎంపీపీ మల్లేశం, పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, సర్పంచ్ శ్రీధర్‌గుప్తా, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్ గుప్తా ముక్కంటి, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటయ్య, తిర్మల్‌రెడ్డి ఉన్నారు.

### లక్ష్మీ నర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

పరిగి, నవంబర్ 4: పరిగి పట్టణంలోని లక్ష్మీ నర్సింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాలలో భాగంగా శనివారం ఉదయం 8 గంటలకు వేదస్వస్తి, మహాగణపతి పూజ, విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, స్వామి వారికి అభిషేకం, ధ్వజారోహణం, పంచగవ్యాశనం, గోవుపూజ, అంకురార్పణం, దీక్షాధారణం, హారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని భక్తులు స్వామి వారి ఉత్సవాల్లో పాల్గొని పూజలు జరిపారు.

## కాంగ్రెస్ దిక్కుమాలిన రాజకీయాన్ని మానుకోవాలి

దోమ, నవంబర్ 4: బీఆర్ఎస్ పార్టీలో ఉన్న వ్యక్తులను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు సభలో పిలవడం సిగ్గు చేటని బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రుక్మయ్యగౌడ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని అయినాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ప్రచార సభలో కాంగ్రెస్ పార్టీ సభకు సదరు వ్యక్తులు హాజరుకానప్పటికీ వారి పేర్లను కాంగ్రెస్ నాయకులు తమ పార్టీలో చేరుతున్నట్లు సభలో ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని రుక్మయ్య దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు దిక్కుమాలిన రాజకీయాలు మానుకోవాలని అన్నారు.

## బీఆర్ఎస్ నాయకుడు అన్వర్ మృతి



పెద్దేముల్, నవంబర్ 4: బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు అన్వర్ శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందాడు. పెద్దేముల్ మండల కేంద్రానికి చెందిన మహేందర్ అన్న యువసేన అధ్యక్షుడు, పెద్దేముల్ ముస్లిం వెల్ఫేర్ యూత్ అధ్యక్షుడు మహమ్మద్ అన్వర్ రెండు రోజుల క్రితం అనారోగ్యానికి గురికాగా కుటుంబ సభ్యులు తాండూరులోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించగా అక్కడ వైద్యులు పరిశీలించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తీసుకెళ్లాలని సూచించారు. అమీర్‌పేట లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో శనివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు.

## గర్జనకు తరలిన మండల యువత

పెద్దేముల్, నవంబర్ 4: బీఆర్ఎస్ పార్టీలో సీఎం కేసీఆర్, తాండూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి యువతకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం తాండూరు పట్టణంలో నిర్వహించిన యువ గర్జన మహాసభకు యువకులు భారీ సంఖ్యలో బైక్ ర్యాలీతో వెళ్లారు. ఈ మేరకు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తూ బీఆర్ఎస్ పార్టీకి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి మద్దతుగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల యువకులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**బషీరాబాద్:** తాండూరులో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన యువ ప్రభంజనానికి మండలం నుంచి యువకులు భారీగా తరలివెళ్లారు. మండలంలోని మైల్వార్, ఎక్మాయి, బషీరాబాద్, జీవన్గి, కొర్విచేడ్, మంతట్టి, తదితర గ్రామాల నుంచి యువకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

## ఇస్త్రీ చేస్తూ...



కులకచర్ల, నవంబర్ 4 : చౌడాపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్తినేని సుధాకర్‌రెడ్డి, జడ్పీటీసీ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపల్‌వెంకట్, మందిపల్ గ్రామ బీఆర్ఎస్ యువనాయకులు మఠం రాజశేఖర్, శ్రీకాంత్‌రెడ్డి, చిలుకల శంకర్, పాల నర్సింహులు, ఉపసర్పంచ్ శివకుమార్, నర్సింహులు, పెంటయ్య, లక్ష్మయ్య, యాదయ్య, కృష్ణయ్య, అశోక్, గౌడ్, పాల యాదయ్య, ముబిన్, రామకృష్ణ, రమేశ్, చందు, రాములు, కృష్ణయ్య, రాఘవేందర్, చిన్నరాజు పాల్గొన్నారు